అంబేడ్కర్‌కు ఘన నివాళి



భారత్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో శుక్రవారం వాడవాడలా ఘనంగా జరిగాయి. పలుచోట్ల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, వివిధ కాలనీ సంఘాలు తమ ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించి అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు.

మణికొండ: రాజ్యాంగంతో దేశానికి దిశ, దశను చూపిన అపర మేధావి బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతిని మణికొండ, నార్సింగి మున్సిపాలిటీలలో గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయాల్లో చైర్మన్ నరేందర్ ముదిరాజ్, రేఖయాదగిరి, నార్సింగి వైస్ చైర్మెన్ జి.వెంకటేశ్‌యాదవ్, కమిషనర్ సత్యబాబు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు.

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో జయంత్యోత్సవ కమిటీ అధ్యక్షుడు పలుగుచెరువు మహేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, లోక్‌సభ సభ్యుడు డాక్టర్ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, ఎమ్మెల్సీ మిర్జా రహమత్‌బేగ్, కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్‌రెడ్డి, అర్చన జయప్రకాష్, సంగీత గౌరీశంకర్, రాష్ట్ర శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సామ భూపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

పోలీస్ అకాడమీలో ..

బండ్లగూడ: తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ సెమినార్ హాల్‌లో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో అడ్మిన్ డిప్యూటీ డైరెక్టర్ ఐ.రాఘురావు తదితరులుపాల్గొన్నారు.

- బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో మేయర్ మహేందర్‌గౌడ్ హాజరై అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, అస్లాం పాల్గొన్నారు.

శంషాబాద్: బీజేపీ ఎస్సీమోర్చా ప్రొటోకాల్ కన్వీనర్ కొప్పుల ప్రశాంత్ ఆధ్వర్యంలో బిహార్‌కు చెందిన ఎమ్మెల్యే అరుణ్‌ప్రసాద్. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ, వైస్‌చైర్మన్ బండిగోపాల్ యాదవ్ పాల్గొన్నారు.



మణికొండ మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పించిన చైర్మెన్ నరేందర్, కౌన్సిలర్లు



నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ రేఖ, కమిషనర్, కౌన్సిలర్లు



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, కార్పొరేటర్లు



అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దగోని భాస్కర్‌గౌడ్



ముచ్చింతల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీఐ శ్రీధర్‌కుమార్



ఎర్రబోడలో..



ఎర్రబోడలో బీజేపీ నాయకులు.



మాణిక్యమ్మ కాలనీలో ఎమ్మెల్సీ రహమత్‌బేగ్.



నెక్నాంపూర్‌లో..



బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో మేయర్ మహేందర్‌గౌడ్



నార్సింగిలో ..



పోలీస్ అకాడమీలో..



హైదర్షాకోట్ చౌరస్తాలోని..



శంషాబాద్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద..



నెమలినగర్‌లో..



మణికొండ మర్రిచెట్టు కూడలిలలో..

క్లుప్తంగా...

నేడు మణికొండలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

మణికొండ: బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ ఆత్మీయ సమ్మేళనాన్ని శుక్రవారం ఉదయం 11 గంటలకు సుందర్‌గార్డన్‌లో నిర్వహిస్తున్నట్టు పార్టీ అధ్యక్షుడు బి.శ్రీరాములు, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి తెలిపారు. సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరువుతున్నారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

అనుమతి లేకుండా అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు

శంషాబాద్ రూరల్ : ఎలాంటి అనుమతులు లేకుండా అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన నర్ఖూడ సర్పంచు, అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌కుమార్ తెలిపిన మేరకు.. నర్ఖూడ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచు సిద్దులు, అనుచరులు వినోద్, అశోక్‌తో కలిసి అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు ఈ విషయాన్ని గమనించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పనులను నాణ్యతతో చేపట్టాలి

రాజేంద్రనగర్: అత్తాపూర్ డివిజన్ పరిధిలోని ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిద్దెల సురేందర్‌రెడ్డి వెల్లడించారు. అత్తాపూర్ ఇంద్రారెడ్డి ప్లే గ్రౌండ్ నుంచి రాంబాగ్ వరకు రూ.90 లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. సమస్యను ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించి సకాలంలో పనులను ప్రారంభిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వార్డు కమిటి సభ్యుడు సురేష్ రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో క్లీనప్ డ్రైవ్



కార్యక్రమంలో ప్రోవీసీ సర్రాజు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధికారులు, విద్యార్థులు

రాయదుర్గం: సొంత క్యాంపస్‌ను శుభ్రం చేసుకోవాలని హెచ్‌సీయూ ప్రో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆర్ఎస్ సర్రాజు హెచ్‌సీయూ విద్యార్థులకు సూచించారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో పార్కు క్లీనప్ డ్రైవ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో క్లీనప్‌డ్రైవ్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు క్యాంపస్ పరిసరాలలో మార్పులు తీసుకొచ్చే బాధ్యతను తీసుకోవాలన్నారు. విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పార్కులో వ్యర్థాలు, చెత్తాచెదారంను తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు బీసింగ్, రాణీరత్నప్రభ, అరుణ, స్టూడెంట్ కోఆర్డినేటర్లు సాయి, అనురాగ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

'హై లైఫ్' అదిరింది

మాదాపూర్: అరుదైన ఆభరణాలు నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో శుక్రవారం హైలైఫ్ జ్యూవెల్ ఎగ్జిబిషన్‌ను సినీనటి నిత్యా నరేశ్ నిర్వాహకుడు డొమినిక్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహాది శుభకార్యాలకు ప్రముఖ డిజైనర్లు రూపొందించిన జువెలరీ ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. మూడురోజుల పాటు నిర్వహించనున్న ఈ ఎగ్జిబిషన్‌లో టాప్ జ్యూలరీ బ్రాండ్స్, దేశం నలుమూలల నుంచి సేకరించిన జ్యూలరీ డిజైన్స్ మాస్టర్ పీస్‌లు, ప్రీమియం జువెలరీ అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పలువురు డిజైనర్లు, మోడల్స్ పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఆపాలి

గోల్కొండ: పాలస్తీనా భూభాగాలపై ఇజ్రాయెల్ దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని ఇరాన్ కాన్సుల్ జనరల్ మెహిదీ షాహరోఖీ అన్నారు. ఇంటర్నేషనల్ ఉర్స్ ఏ సందర్భంగా శుక్రవారం ఆయన గోల్కొండ అక్తరీ మసీదులో జరిగిన కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్సా మసీదు ముమ్మాటికీ ముస్లిందేనని, అక్సా మసీదుపై ఇజ్రాయెల్ అకారణంగా దాడులు చేస్తుందన్నారు. గాజాపటిలో పాలస్తీనా జనావాసాలపై ఇజ్రాయెల్ బాంబుల దాడి చేస్తూ అభంశుభం ఎరుగని చిన్నారులను టార్గెట్ చేసుకుని ఈ దాడులు చేస్తుందని ఆయన ఆరోపించారు.

ఘనంగా మహవీర్ కళాశాల వార్షికోత్సవం

రాజేంద్రనగర్: కాలానికి అనుగుణంగా విద్యావ్యవస్థను మార్పులు చేర్పులు జోడించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది వేలాది మంది విద్యార్థులను తయారు చేసిన ఘనత మహవీర్ ఇంజనీరింగ్ కళాశాలకు దక్కుతుందని మహవీర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి కళాశాల 22వ వార్షికోత్సవం(వేడుక)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత కళాశాల అధ్యక్షులు సంరెడ్డి సుదర్శన్‌రెడ్డి పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను అందించేందుకు మహవీర్ గ్రూప్ ఆఫ్ ఇన్సిటిట్యూట్స్‌ను ఏర్పాటు చేసిందన్నారు. కళాశాల చైర్మన్ సంరెడ్డి జయలక్ష్మి, జాయింట్ సెక్రటరీ సంరెడ్డి ధనుంజయ్‌రెడ్డి పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న వక్తను సన్మానిస్తున్న దృశ్యం



ఘనంగా ఇఫ్తార్ విందు

శంషాబాద్ రూరల్: మండలంలోని పెద్దషాపూర్‌లో శుక్రవారం సర్పంచు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ పండగ మత సామరస్యానికి ప్రతీక అని సర్పంచు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

శంషాబాద్: గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఆర్‌జీఐఏ సీఐ శ్రీనివాస్ తెలిపిన మేరకు.. పట్టణంలోని రాళ్లగూడ ఔటర్ రింగురోడ్డు సర్వీసు రోడ్డు పక్కనే ఉన్న ముళ్లపొదల్లో మృతదేహం ఉన్నట్లు శుక్రవారం సాయంత్రం ఆర్‌జీఐఏ పోలీసులకు సమాచారం అందింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతురాలు 25 నుంచి 30 వయసు మధ్య ఉన్న ట్రాన్స్‌జండర్‌గా అనుమానిస్తున్నారు. పూర్తిగా కుళ్లిపోయి ఉండడంతో కారణాలు తెలియరాలేదు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దుస్తుల పంపిణీ



ఆదిత్యనగర్‌లో దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

రాయదుర్గం: రంజాన్ పర్వదినం ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాదాపూర్ డివిజన్ ఆదిత్యనగర్‌కాలనీలో సెయింట్ ఐసాక్ పాఠశాలలో 'దావత్ ఏ ఇఫ్తార్' కార్యక్రమంలో కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ముస్లింలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, ఐసాక్ లాజరస్, ఖమర్ జహాన్‌ఐసాక్, మునఫ్‌ఖాన్, ఖాజా, షేక్ ఖాజా, అంకారావు, రాములుయాదవ్, స్థానికులు పాల్గొన్నారు.

నల్లగండ్లలో ఐస్‌క్రీం స్టోర్ ప్రారంభం

శేరిలింగంపల్లి: డుమాంట్ కాఫీ మీట్స్ ఐస్‌క్రీమ్ స్టోర్‌లో శుక్రవారం బుల్లితెర నటులు సందడి చేశారు. శేరిలింగంపల్లిలోని నల్లగండ్లలో ఈ స్టోర్‌ను నటులు సుహాసిని, అంబటి అర్జున్‌లు నిర్వాహకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డుమాంట్ స్టోర్ ఫౌండర్ వివేక్, ఫ్రాంచైజీ నిర్వాహకులు పి.బంగారురాజు, పి. సుదీర్‌లు మాట్లాడుతూ డుమాంట్ అంటే రుచి, తాజాదనం అని తెలిపారు. 50 రకాల రుచులు, నాణ్యతతో తయారు చేయబడ్డాయన్నారు. త్వరలో మరిన్ని అవుట్‌లెట్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

ఐఎన్‌టీఎస్ఓ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య ప్రతిభ



ప్రతిభకనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న సిబ్బంది

సాక్షి, సిటీబ్యూరో: మణికొండ శ్రీచైతన్యలో ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ లెవెల్–2 పరీక్షా ఫలితాల్లో మెరుగైన ప్రతిభ కనబర్చి 1, 3, 4, 5 స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. వీరితో పాటు నలుగురు విద్యార్థులకు స్పెషల్ బహుమతులు, 48 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ (బంగారు పతకాలు)ను ప్రిన్సిపల్ అనిత అందజేశారు. కార్యక్రమంలో ఏజీఎం శివరామ కృష్ణ, ఆర్ఐ అనిత, డీన్ జగన్‌మోహన్‌రెడ్డి, సి బ్యాచ్ ఇన్‌చార్జి మస్తాన్‌రావు, అధ్యాపకులు పాల్గొని బహుమతులు పొందిన విద్యార్థులను ప్రశంసించారు.

ఎన్టీఆర్ కాలనీలో 'గడపగడపకు బీజేపీ'



ఎన్టీఆర్‌కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, నాయకులు రవికుమార్‌యాదవ్ తదితరులు

రాయదుర్గం: గడపగడపకు బీజేపీ కార్యక్రమాన్ని గచ్చిబౌలి డివిజన్ ఎన్టీఆర్‌కాలనీలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు ఘన స్వాగతం పలికారు. గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్‌తో కలిసి ఎన్టీఆర్‌కాలనీలో పర్యటించారు. ఎన్టీఆర్‌కాలనీవాసులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్టీఆర్ కాలనీపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామన్నారు. నాయకులు రాధాకృష్ణయాదవ్, ఎల్లేష్, నాయకులు రమేష్, విఠల్, రమణ, శివ, హన్మంతు నాయక్, గణేష్ ముదిరాజ్, నర్సింహ్మా, రాము తదితరులు పాల్గొన్నారు.